507) మాళవిగౌళ/ఖరహరప్రియ

ప॥ ఇట్టె మమ్ము రక్షించుట యేమిదొడ్డ నీకు నేడు। బట్టబాయిటనే నీవు పదిరూపులైతివి॥

చ॥ చదువుల చిక్కుదిద్ది చక్కగ జేసితివి।మొదలు గుంగినకొండ మోచి యెత్తివి।
పొదిగి చేపట్టి తెచ్చి భూమి వుద్ధరించితివి। అదనున బ్రహ్లాదు నట్టె మన్నించితివి॥

చ॥ అడుగులు మూటనే యఖిలము గొలిచితి। బడిబడినే రాచపగ నీగితి ।
బెడిదపులంక విభీషణు నేలించితివి। అడరి పాండవులదిక్కై నిలిచితివి॥

చ॥ త్రిపురకాంతులగుట్టు దీర బోధించితివి। వుపమ గలికిరూపై యున్నాడవు।
ఇపుడు శ్రీవేంకటేశ యేలితివి లోకాలెల్ల। యెపుడు మానుతులకు నిరవైతివి॥